"అయ్యో బాబోయ్ అదెక్కడి పిల్లరాబాబూ! తేలుకొండిగాని" అంటూ తేలుకుట్టినవాడిలాగి కేకపెట్టాడు రామం.

"నిదానంగా అంటావేరా నాయనా, సీమటపాకాయ అయితేను" అని అనుసరించాడు విస్సిగాడు.

"టపాకాయేం కర్మరా, సన్యాసీ, రాకెట్టు అయితేను, రాకెట్టు" అంటూ రాగంతీశాడు రాజా.

"ఊరకనే రాకెట్టందు రదియేల! ఆపె అలనాడు పలనాటి సీమనంతయు నెత్తురుటేరుల ప్రవహింపజేసిన నాయకురాలుగాదకో" అంటూ గ్రాంధికం వెలగబెట్టాడు గోపీ.



"వీడి గ్రాంధికం మండిపోను" అని మనసులోనే తిట్టుకున్నాడు గోపాలం.

"అగిబరాటారా బాబూ" అంటూ పునఃస్తోత్ర ప్రారంభంచేశాడు రామం.

"అగిపిడుగురా నాయనా, ఫైర్ అండ్ థండర్" అని సినిమా క్వొటేషన్ చెప్పాడు విస్సిగాడు.

"చిచ్చుబుడ్డీ" అన్నాడు రాజా."

"చిచింద్రీగాదకో" అని శ్రుతి కలిపాడు గోపీ.

"రెండు" అని లెక్కపెడుతూ రంగప్రవేశం చేశాడు గోపాలం.

"రెండేమిట్రా, నీ బొంద?" రామం ప్రశ్న.

"రెండు పనసలయినై" గోపాలం జవాబు.

"పనసలేమిట్రా, నీ పిండాకూడు" విస్సిగాడి అనుమానం.

"దేవీ నామస్తోత్రం రెండు పనసలెంది అని లెక్క చెబుతున్నాను" గోపాలం వివరణ.

"ఒరేయ్, వీడికి పరవాగా ఉందిరా మనమేడుస్తుంటే" రాజా ఆవేదన.

"సోదరా! లక్ష్మణా! మేమందరము నవమానాగ్ని జ్వాలలచే దహింపబడి ఘోషిల్లుచుండగా నీవు నవ్వుచుంటివా! అలనాడు నీరోరాజన్యుడు సంగీతము జేసిన రీతి, యీ రీతి జేయుట నీకిది పాడియా? నరాధమా!" గోపీ గ్రాంధికం తారస్థాయి నందుకొంది.

"ఒరేయ్ శాస్త్రుల్లూ, నీవా గ్రాంధికం ఆపుతావా, గొంతుపిసికి పారవేయమంటావా?" శామల బెదిరింపు.

"నీవటుల మదీయ గొంతుపిసికియే పారవైచినను, మదీయ శరీరం బుందునందాక యయ్యది గ్రాంధికంబే బలుకుచుండునుగదా! వేయేల...."

"నోరుమూస్తావా లేదా?" 'సూపరుమాను' విస్సిగాడి ఛాలెంజీ.

"చిత్తము! అటులనే జేసెదనుగాక" గోపీ నిష్క్రమణ.

"ఇంకో పనస అనండిరా" గోపాలం రిక్వెస్టు.

"మేమంతా ఆఫ్టరాల్ ఒక ఆడపిల్ల చేతిలో ఓడిపోయి ఏడుస్తూవుంటే నీకు సరదాగా ఉందిరా, రాస్కెల్" రాజా ఆక్రోశించాడు.

"ఓడిపోయామని ఏడుస్తావేరా, పిచ్చిసన్యాసీ ఆడపిల్ల. అందులోను కన్నెపిల్ల. పైపెచ్చు అందకత్తే ఏదో సరదాగా ఏడిపిస్తే ఆనందంతో డాన్సు చేయక ఏడుస్తారేమిట్రా, పరమానందయ్య శిష్యుల్లాగా షేక్స్పియర్ ముఖాలు వేసుకొని. పైగా శుభమా అంటూ పెళ్ళికి వచ్చి" గోపాలం కవ్వింపు.

"ఏడిశావులేవోయ్, కబుర్లుచెప్పకు. గట్టున కూచొని. నీవింకా ఆ చిచింద్రీ చేతుల్లో పడలేదు కాబట్టి నీకి కులాసా ఆ రాక్షసిచూపు నీమీదింకా పడలేదనేగా నీకీదిలాసా" రామంకళ్ళు చింతనిప్పులు కురిసినై.

"అసలు వీళ్ళనని ఏం ప్రయోజనం లేరా? ఆ రఘుగాడికి బుద్ధిఉండక్కర్లా మీరంతా దగ్గరుండి నా పెళ్ళి జరిపించాలిరా అని ప్రాధేయపడితే కదా మన

మిక్కడకు వచ్చింది. అటువంటిది పెళ్ళి పెద్దలమనే మర్యాద లేకపోగా, తన మరదలు మ న ల్ని లా ఏడిపిస్తుంటే, చూస్తూ ఊరుకుంటాడా ?" విస్సిగాడి ఆవేశం.

"దుర్మార్గుడు."


"కృతఘ్నుడు."

"విలన్."

"రాజనాల."

"వాడేం చేస్తాడ్రా మన చేతగాని తనానికి." గోపాలం వెక్కిరింపు.

"మనకేమిట్రా చేతకానిది ? మనము లేకపోతే ఈ పెళ్ళికొడుకు కసలు రైల్లో ఎక్కగలిగేవాడేనా అని - ఆరష్కి ? వీడిపెళ్ళాం క త్తికి బాసికంకట్టి పంపించ వలసి వచ్చేది మనము లేకపోతే ! అటువంటిది మన ఉపకారమే మరచి పోతాడా ?" విస్సిగాడి అదిలింపు.




"వాడినంటా రేమిట్రా, మన దగ్గర చే వ లే క పో తే వాడేం చేస్తాడు ?" గోపాలం ఉసికొల్పు.

"నాయనా ! లక్ష్మణకుమారా ! అల నాటి జయచంద్రునిబోలె నీవటుల శత్రు పక్షము వహించితివేలనయ్యా ? వహించితిబో, యాలేత సొరకాయలనటుల కోయనేల ? నీ వంతటి బలపరాక్రమ సంపన్నుడవేయైనచో - మాయాబజారు చలనచిత్రములోని లక్ష్మణకుమారుడవు గాక, రా మా య ణ కావ్యమునందలి లక్ష్మణుడవేయైనచో - నీ యూర్మిళ నోడించి మమ్ముల నానందింపజేయ రాదె !" గ్రాంధికం శాస్త్రిలు తిరిగి రంగప్రవేశం చేశాడు.

"ఒరేయ్, విస్సీ, ఆ టవలు ఇలా పట్రా, వీడినోరు నొక్కేద్దాం. పాడు గ్రాంధికం వీడూను మన ప్రాణాలు తీసేస్తున్నాడు. బూజునుచూస్తే ప్రాణం కడబట్టే వెధవ." రాజా ఉద్రేకం.

"అదిసరే కాని, గోపాలం, నీ వా చిచంద్రీతో పోటీపడతావురా ?" రామం ఛాలెంజీ.

"పడతాను."

"ఓడిపోనంటావు ?"


"అంటాను."

"ఓడిపోతే ?"

"వందరూపాయిలిస్తాను."

"రూపాయిలెవడికి కావాలోయ్, బోడి రూపాయిలు. అదీ ఈ డి వాల్యుయేషను రోజుల్లో. ఆ.... ఓడిపోతే ఆ పిల్లను పెళ్ళాడుతావు ?"

## మగవాడి పాట్లు-4




"పెళ్ళికేం. లక్షణంగా చేసుకుంటాడు. అదేం పందెంరా, నీ బొంద. అంతగా అయితే దివాల్యామేషనుకి ముందున్న రేట్లతో వందరూపాయలు ఇస్తాడేమో అడుగు." రాజీ సలహా.

"నోరు ముయ్యవోయ్. చిచింద్రీతో పెళ్ళంటే అయ్యారు హోటల్లో ఉప్పు కారంలేని పొంగలు తాగదమను కున్నావా? కోటయ్య హోటల్లో పచ్చి మెరపకాయ బజ్జీ లెప్పుడైనా తినేడికావు?"

"ఒకవేళ ఆ అమ్మాయి నన్ను చేసుకోవటానికి ఇష్టపడకపోతే?" గోపాలం అనుమానం ప్రకటించాడు.

"చూసారా, వాడికిష్టంగానే ఉంది. పెళ్ళి పందెం పనికిరాదురా నాయనా!"

"నిన్ను నోరుముయ్యమన్నానా? ఒరేయ్, గోపాలం, నాయనా, ఉత్తర కుమారా! ఆ అమ్మాయిని పెళ్ళికి ఒప్పించే పూచీమాది అంతగా అయితే సత్యాగ్రహం చేస్తాము. నీవు రెడీయేనా?

"ఆ .... మరి నేను గెలిస్తే?" గోపాలం వివరణ కోరాడు.

"ఇస్పేటు జాకీ సలాంచేస్తాం."

"అయితే, రెడీ."

* * *

ఇలా పెళ్ళికొడుకు స్నేహితులు, 'పెళ్ళిపెద్దలు' అయిన ఈ యువకులకు సింహస్వప్నంగా తయారైన అమ్మాయి పెళ్ళికూతురు జానకి చెల్లెలు సరోజ. ఈ కూతుళ్ళు పుట్టినప్పుడు వీళ్ళ నాన్నగారు భద్రాచలంలో తాసిల్దారీ వెలగ

వెడుతూ ఉండేవారుట. అందుకే పెద్ద మ్మాయికి జానకి అని పేరు పెట్టుకున్నాడు. అన్నివిధాల ఆ రఘురాముని జానకీ భూమాతకుండే సహనం. అల వోకగా శివధనస్సునావల నుంచగలగిన శక్తివంతురాలే అయినప్పటికి చూపులకు ముదరాలు. ఆకారంలో, వేష, భాష లలో నిబ్బరంగల మానిసి.

రెండో అమ్మాయికి ఊర్మిళని పేరు పెట్టుకుందాం అనుకున్నారు భద్రాచలం తాసీల్దారుగారు. కాని ఆ అమ్మాయి పుట్టటంతోటే సరోజాల్లాంటి కళ్ళుతెరచి, నలువైపులకి చూసి, నలుగురినీ ఆ కలువకళ్ళతో పలకరించేసింది. పుట్టి పదిరోజులు గడిచేటప్పటికి ఈ పిల్ల పధ్నాలుగు సంవత్సరాలు కాదుగదా పధ్నాలుగు ఘడియలుకూడ కుదురుగా నిద్రపోదనే నమ్మకం అందరికీ వచ్చేసింది. అందుకని తాసిల్దారుగారి ప్లాను తల్లక్రిందులయిపోయింది. సరోజాల్లాంటి కళ్ళున్న ఈ అమ్మాయి సరోజ అయిపోయింది.

సరోజ చిన్నప్పటినుంచి ఉత్త గడుగ్గాయి. ఆటపాటల రోజుల్లోనే ఇంటిని ఒక కొలిక్కి తెస్తుండేది. వయస్సు వచ్చిన కొలదీ అందం పెరిగి, అందం పెరిగినకొలదీ ఆకర్షణ వింపుకొనే అందాలబాల అయింది. అందంలో కుందనపు బొమ్మ. చూపరుల నోళ్ళూరించే జవ్వని. చదివేది పి. యు. సి. నే ఐనా బోలెడంత 'బలగం' ఉంది. ఈ కుర్రకారు పెళ్ళిపెద్దలను చూస్తే ఆమెకు బోలెడంత సరదా పుట్టుకొచ్చింది. 'బలగం'తో విజృంభించి వీళ్ళనొక ఆట ఆడించింది. విషయం తెలుసుకున్న వీళ్ళమ్మకు ఈ పెళ్ళి మూడురోజులు సజావుగా జరిగిపోదనే భయం పట్టుకొంది. అందుకే కూతుర్ని అదలింప చూసింది.

"ఏమిటే, చిన్నమ్మాయి, ఆ పోకిరీ చేష్టలు. ఇలాచేస్తే వాళ్ళేమైనా అనుకోరూ?"

"నీకు తెలీదులే అమ్మా, ఆమాత్రం సరదా లేకపోతే ఈపెళ్ళి బోర్డు డైరెక్టర్ల మీటింగల్లే ఉంటుంది. సెక్రటరీగారి నీడలు తిరుగాడేచోట మా కాలేజీ మాష్టర్లు చేసుకొనే గార్డెనుపార్టీలాగా ఉంటుంది. నువ్వూరుకో, నీకు తెలీదు" అంటూ ఆవిడను విసిరికొట్టింది సరోజ.

"అదికాదే చెల్లీ. స్నేహితులనలా ఏడిపిస్తే ఆయనకు కోపంరాదూ?"

'ఆయన' అనే పదం ఉచ్చరించటానికే సిగ్గుపడే పెళ్ళికూతురు అదమాయించవచ్చింది.

"ఆ.... అప్పుడే 'ఆయన'వచ్చారూ! ఇంకో నాలుగురోజులుపోనీ అల్లీ, కొంగుకట్టుకొని బావగారి తరపున వాదిదువుగాని" అంటూ సిగ్గుల పెళ్ళికూతురు నోరుమూయించింది

విజృంభించి, ఈ 'పెళ్ళిపెద్దల' ఆట పట్టించింది.

* * *

అసలు సరోజ వీళ్ళజోలికి వచ్చి ఉండేదికాదేమో! కాని వాళ్ళే తేనెపట్టును కదిలించారు. తేసెకోసరం ఆశపడి రఘూకి అయిన సంబంధం పెళ్ళికి ఒకరోజు ముందుగానే విడిది విందిపో

యింది. విడిది. పెళ్ళివాళ్ళు తానే అయి తిరుగుతున్న సరోజ ఈ నవయువకులకు మతెక్కించింది హరిణశాబకమని భ్రమసి ఆడించుకొందామని పట్టుకోబోతే సింహకిశోరమై గర్జించింది.

ఆ రోజు మధ్యాహ్నం విడిదికి వేంచేసింది సరోజ. "ఇదిగో పెళ్ళికూతురు చెల్లెలుగారూ. మావాడికి కాసిని కాఫీ కావాలట పంపిస్తారూ?" అని యువక బృందం తేనెపట్టుని కదిలించింది.

"అది కాంట్రాక్టులో లేదుగదండీ. కావాలంటే మీ స్నేహితుడి నడగండి. కాదంటే బావగారూ!" అంటూ అపర షైలాకులా పోజు పెట్టింది.

దాంతో యువకరక్తం వేడెక్కింది.

"ఒరేయ్. షేక్స్పియర్ అదృష్టం బాగుంది పదహారవ శతాబ్దంలో పుట్టాడు గాని, ఈనాడు పుట్టివుంటే చచ్చివుండేవాడు. షైలాకును అందమైన అమ్మాయిగా సృష్టించవలసివచ్చేది. దాంతో నాటకం నాశనం అయిపోయి ఉండేది."

"పోనీ అందమైన అమ్మాయిగానే సృష్టించి ఉండేవాడు. దాంట్లో పెద్దకష్టమేముందిరా?"

"మీ ముఖం. గడ్డాలు, మీసాలు లేకుండా షైలాకేమిట్రా?"

"పోనీ గడ్డాలు. మీసాలు ఆ అమ్మాయికే పెట్టేస్తే పోలా" రాజా చాలా తెలివిగా మాట్లాడాననుకొని మురిసిపోయాడు.

నవ్వులు ధ్వనించిపోయినై.

"అవును. అమ్మాయికి గడ్డాలు, మీసాలు పెడితే వచ్చే నష్టమేముంది?

**గ్రుడ్లు**

పిల్ల: అమ్మా! ఒక విడి ఈగ 7992 గ్రుడ్లు పెట్టిందట. ఈ పత్రికలో వుందే.

తల్లి: అలాగా

పిల్ల: అయితే పెళ్ళి చేసుకొన్న ఈగ ఎన్ని గ్రుడ్లు పెడుతుంది?

అచ్చు మన రాజారావుగారిలా ఉండేవాడు. అయితే రాజారావుగారూ! మీది హైదరాబాదేగదండీ!" అంటూ వచ్చే నవ్వును ఆపుకొంటూ సరోజ వెళ్ళిపోయింది.

తేనెటీగలు ముఖమంతా కుట్టి చంపినంత పనయింది యువకబృందానికి. రాజా ముఖం చూడవలసిందే తప్ప వర్ణించ వీలులేనంతగా రంగులు మారిపోయింది.

* * *

ఇక అక్కడినుంచి అల్లరి సరోజ విజృంభించింది. ఒక్కొక్కరిని ఒక్కొక్క రకంగా ఏడిపించింది.

రామానికి రఘు అంటే ప్రాణం. ప్రాణస్నేహితుడి పెళ్ళి కళ్ళారా చూద్దామని లగ్నం సమయంలో వచ్చికూర్చొని వళ్ళంతా కళ్ళుగా స్నేహితుని వివాహాన్ని చూస్తున్నాడు. ఇంతలో తళతుక్కున మెరిసింది. బంగారుబొమ్మ కళ

రహేల. చేతిలో పెద్ద పాకెట్టుతో సహా వచ్చింది సరోజ.

"మిష్టరు రామం మీరేమీ అనుకోకుండా ఉంటే, ఈ పాకెట్టు కాస్త పుచ్చుకుంటారా? మా మామయ్య మీ స్నేహితుడికి చదివిద్దామని తెచ్చి నాకిచ్చి వెళ్ళారు. నా కవతల బోలెడంత పనివుంది. ప్లీజ్" పాకెట్టు అప్పగించి మెరుపు మాయమైపోయింది. థాంక్సు అంటూ.

కృష్ణుని శరీరంమీదనుంచి వచ్చిన కొంగ్రొత్త పారిజాతపు వాసనలు సత్యభామ క్రోధాన్ని ఇనుమడింపజేసినై. నంది తిమ్మనగారి సాక్ష్యం ఈ విషయాన్ని ఋజువుచేస్తున్నది. పాకెట్టు మీదినుంచి వచ్చిన పచ్చిజవ్వాని, సరోజా స్వర్ణాజనితమైన దోర సంపెంగ వాసనలు రామాన్ని మత్తెక్కించినై. ఈ విషయానికి సాక్ష్యం అనవసరం. మనుషులే మెసలని మనోహర లోకాలకు తేలిపోయింది అతని మనస్సు.

కట్నాలు, చదివింపులు" అనే పురోహితుడి కేకతో ఈ లోకంలోకి వచ్చిపడ్డాడతను.

ఏవో సరోజ ఆర్ హార్ మామయ్య!

చదివింపులై పోతున్నాయి. పోనీతానే చదివించేస్తే?

సరోజ మామయ్య రఘూ కేమౌతాడు?

ఆ....బాబాయి.

"మీ బాబాయిగారు అని ఇది చదివించండి" అంటూ పురోహితుడి చేతికి పొట్లం ఇచ్చేశాడు, రామం.

పొట్లం విప్పుతూనే పురోహితుడు గ్రామఫోను ప్లేటు పెట్టేశాడు.

"మీ బాబాయిగారు, సీ వి వా హ మహోత్సవ సమయమందు, మీ దంపతుల నాశీర్వదించి...."

పొట్లంలోనుంచి బయటికొచ్చింది ఒక దసరా కోతిబొమ్మ. పందిరంతా విస్తుబోయింది, అర్మిస్టిస్‌దేనాటి లండను నగరంలాగా.

ఆ నిశ్శబ్దతలోనుంచి వినిపించిందో అల్లరిగొంతు.


"జయశ్రీ"

[సచిత్ర మాస పత్రిక]

చందా వివరాలు

1 సంవత్సరం 15–00
[ప్రత్యేక సంచికతో సహా]
అర్థసంవత్సరం 8–00
అర్థసంవత్సరానికి తక్కువ చందా అంగీకరింపబడదు.

సర్క్యులేషన్ మేనేజర్
'జయశ్రీ' సచిత్ర మాసపత్రిక
విజయవాడ - 2

"పాపం, సోదర ప్రేమతో తెచ్చి నట్లున్నారు. పుచ్చుకోండి బావగారూ."

నవ్వులతో పెళ్ళి పందిరి మారు మ్రోగింది.

రామం తల వాలిపోయింది.

సోదర ప్రేమ.

తనతో, రఘూకా, ఈ కాంప్లిమెంటు ?

సైన్సు మాష్టరుగారు నూరిపోసిన 'దంతములను గురించి తీసుకొనవలసిన జాగ్రత్త'లన్నీ మరచి, పళ్ళు నూరి, ఎనామిలంతా ఖర్చుపెట్టేశాడు, కాలానికి కట్టుపడ్డ రామం.

* * *

విస్సిగాడి నాన్నగారు జండా కఱ్ఱలాగా ఉంటారు. వాళ్ళమ్మగారు పిప్పళ్ళ బస్తాలాగా ఉంటుంది. వీడు వాళ్ళిద్దరికీ ముద్దులకొడుకే. అందుకే వీడంటే గుడ్డల కొట్లవాళ్ళు ప్రాణాలు విడుస్తారు. విడవరూమరి; ఒక తాను గుడ్డయితే రెండుజత లవుతవేమో ? అటువంటి విస్సిగాడు పెళ్ళినాటి మధ్యాహ్నం మిత్ర పరివార సమేతంగా భోజనాలకు బయలుదేరి వస్తున్నాడు. తలవాకిలి దగ్గర కాపున్న సరోజని చూచేటప్పటికి రామం ఖిన్నపాటు విన్న పెళ్ళిపెద్దల పళ్ళు పటపట లాడినై.

"అయ్యా, విశ్వనాథ శాస్త్రిగారూ ! మీరొక్కక్షణం ఇలా నిలబడతారూ ? పారలు, పలుగులు తెమ్మని మనుషుల్ని పంపించాం. అవి రాంగానే ఈ ద్వార బంధము నొకింత పెకిలించి మిమ్ముల ప్రవేశపెట్ట గలారము.

> **తేడా**
>
> ఆకలిగొన్న శునకానికి కడుపునిండా పాలుపొయ్యి లేదా అన్నంపెట్టు. అది నిన్ను కరవదు. అదే మనిషికీ-కుక్కకూ వున్న తేడా
>
> —మార్క్-ట్వేయిన్.

సరోజ నవ్వులబావుటా ఎగురవేసింది.

బలగమంతా ఆకాశానికెగిరే కొంగల గుంపులాగా గలగలమన్నారు.

విస్సిగాడి మిత్రులు మిత్రద్రోహం చేశారు. ఆ నవ్వులలో శ్రుతికలిపి.

పాపం, విస్సిగాడే తలవాల్చుకొన్నాడు వాళ్ళమ్మను, నాన్నను తిట్టుకొంటూ.

* * *

ఈ పెళ్ళి పెద్దలందరిలోకి రాజాషోకిల్లా, బట్ట నలగనీయడు. మల్లెపువ్వులా త్రుళ్ళుతూఇంటాడు. జింకపిల్ల చెవులను కొని సింహపుపిల్ల జూలుపట్టుకు లాగిన మంద బుద్ధులలో ప్రథముడి తడనేది తెలిసిన విషయమే. సరోజకన్ను ఈతనిపై విశేషంగా పడింది. సహజమే ఎందుకంటే సరోజ పూర్తిగా పొగను.

'లవ్ దై ఎనిమీస్' అని జీసను చెప్పాడని తెలుసు. అలా చెప్పిన జీససును ఆమె ఏనాడూ క్షమించలేదు.

సరోజ స్నేహితురాళ్ళలో ఉమ అనే లంఖిణి ఉంది. ఆ అమ్మాయికి ప్రేమించబడాలనే సరదా ఎంతైనా వుంది. ఆ పిల్లకు సరోజ నూరిపోసింది.

రాజా ఆ పిల్లంటే తెగ ఇదైపోతున్నాడని, అయితే సిగ్గుపడే స్వభావము కాబట్టి తానుగా ప్రేమ ప్రకటన చేయలేకపోతున్నాడని, ఉమ కనుక ఇష్టపడితే తాను హంసరాయబారము నడుపుతానని, వారికి ఏకాంతము ఏర్పాటు చేస్తానని, ఇక పెళ్ళిఏర్పాట్లు అవీ ప్రేయసీ ప్రియులు స్వయంగా మాట్లాడుకోవచ్చునని. దీంతోపాటు ఒక వార్నింగుకూడ ఇచ్చింది. రాజా ఉట్టి భయస్థుడు. ముందు బౌ, బౌ అంటాడు. ఉమే అన్నీ సర్దుకుపోవాలి. అతన్ని దారిలోకి తెచ్చుకోవాలి.

ఉమ మనస్సు ఉయ్యాలలూగింది.

నాగస్వరం విన్న నాగిన్‌లా పరవళ్ళు త్రొక్కినై. ఆమెలోని సర్వాణువులు.

మధ్యాహ్న ఫలహారాలకోసరం ఎదురుచూస్తూ విడిదిలో కూర్చున్నారు పెళ్ళి పెద్దలు.

ఫలహారాలతో వచ్చింది సరోజ.

"రాజారావుగారూ! మిమ్మల్ని మా బావ పిలుస్తున్నాడు."

"ఎక్కడున్నాడు?"



"డాబామీద."

పేపలాదు కొనుటయేగాని పేపిం చుటే ఎరుగని మహారాణి హుందాతో వెళ్ళిపోయింది పరోజ.

డాబామీదికి వెళ్ళిన రాజాకు ఈశటకి కారవపడింది.

"ఏమండీ, పెళ్ళికొడుకే పైనా ఇటు వచ్చాడా ? 'ఇంతలు కన్నులుండ....' చదువుదామని అనుకొన్న ఉమ అది ప్రస్తుతానికి వాయిదా వేసింది. కారణం రాజా ప్రశ్నలోని 'ధ్వని' ఆమెని ముగ్ధురాలిని చేసింది.

"ఆఁ, ఇప్పుడే వచ్చారు." అని సమాధానం కులికింది.

"ఏడీ ?"

"అబ్బ, ఏమీ తెలియనట్లే అడుగుతున్నారే ?" అంటూ వయ్యారాలు పోయింది.

"అయ్యో నీ వయ్యారం వల్లకాడు. గాను" అనుకొంది రాజా మనస్సు.

కాని ఆవిడ చెప్పేదేమిటో అతనికి అర్థంకాలేదు.

"పెళ్ళికొడుకేడని అడిగితే ఏమిటి చెబుతున్నారు ?"

"అప్పుడే పెళ్ళిదాకా వచ్చేసారు. నా ఇష్టాయిష్టాలతో పనిలేదేమిటి ?" అంటూ కొంటెతనం చూపించబోయింది గూబకళ్ళలో.

రాజాకీమె తంతేమీ అర్థంకాలేదు. పిచ్చిది కాదుగదా, కొంపదీసి అతని భ్రుకుటి ముడివడింది.

"కోపమొచ్చిందా ? సరదా కన్నాను

---

**పిల్లి**

ఎలుకలంటే ప్రీతి: కుక్కలంటే భయం: మానవులంటే చనువుకల చిన్న సింహం.

---

లేండి. మీరంతగా ఇష్టపడుతున్నప్పుడు నే నెందుకు కాదనాలి? రేపు సాయంత్రం మా ఇంటికి టీకి రండి. మా నాన్న గారితో మాట్లాడవచ్చు."

"మీ నాన్నగారితో మాట్లాడట మేమిటండీ? రాజా కంగారుపడ్డాడు; వచ్చి, వచ్చి ఈ పిచ్చిదానిచేతిలో పడ్డానేమిటని.

"అబ్బో వంగనాచి ఏమీ తెలియదేం? రాయబారంనడిపి, స్వయంవరానికివచ్చిన వారుఏమీ తెలియనట్లే మాట్లాడుతారేం?" అంటూ సిగ్గులువలకబోసింది. అష్టావక్రి ఉమ టున్‌టున్‌లాగా మెలికలుతిరిగిపోతూ

"రాయబారమేమిటండీ? నేనేమన్నా ఎలక్షన్లలో ఓడిపోయిన మంత్రిగారి ననుకున్నారా ? రాయబారిని కావటానికి ?"

"అబ్బ, కోపంలో మీరెంత అందంగా ఉన్నారండీ. అయినా ఇలా ప్రతిదానికి బుల్లి, బుల్లి కోపాలెతే నేను వేగ లేను బాబూ. ఇంతలో ఉరుములు. అంతలో మెరుపులు." అంటూ ముద్దులు గుడిచింది.

"ఓసి, నీ ముద్దు మ డిపోను" అని

కసురుకొంది. రాజా మనస్సు.

"ఏమిటండీ ఇదంతా? రాయబార మేమిటి? మీరు వేగటమేమిటి? మీకే మన్నా పిచ్చా?"

"ఆఁ, నాకు పిచ్చంటున్నారా? అటు వంటిపిచ్చి దానికి సరోజచేత రాయబార మెందుకు పంపించారు?"

అయ్యబాబోయ్. ఇదీ ఆ చిచింద్రీ ఆడిన నాటకమే!

"ఏమని చెప్పిందండీ, సరోజ?"

"ఏమని చెబుతుంది? మీరు చెపుతున్నదే చెప్పుతుంది. నా మీద అంత మనసుపడి మాటలు నడిపినవారు, పెళ్ళనే టప్పటికి అలా బెదిరిపోతారే?" కోపాభినయం చేసింది ఉమ, వాల్మీకి కాలం నాటి శ్రీలంకవాసులను మరిపిస్తూ.

"మీమీద మనసు పడటానికి నావేమైనా గుడ్డికళ్ళు అనుకున్నారా? ఇదంతా ఆ చిచింద్రీ ఆడిన నాటకం."

"చిచింద్రీ ఎవరండీ?"

"ఎవరా? మీ నాయకురాలు సరోజ. మమ్మల్ని ఇలా నాటకం పట్టిస్తున్నారా?

"నాటకం గాదండీ. నిజంగానే నా హృదయం మీ వైపుకు ఆకర్షింపబడింది సరోజ మాటకేమి? నేనే సిగ్గువిడిచి. అడుగుతున్నాను. నన్ను స్వీకరించండి. మిమ్ములను చూచిన క్షణంలోనే నా మనసు మీదైపోయింది. మన్నించండి వనిత తనంత తా వలచివచ్చిన...." అంటూ రాగాలాపన ప్రారంభించింది కుమారి ఉమ; రొమాంటికుకథల్లో హీరోయినులాగా తాను వరూధినిని అనుకున్నదో ఏంపాదో.

"అయ్యబాబోయ్!" అని కేకపెట్టూ ఒక్కదూకులో విడిదిలోకి వచ్చి పడ్డాడు, అందవిహీనలైన ఆడపిల్లల పాలిటి ప్రవరాఖ్యుడు.

"ఎందుకురా. రఘు పిల్చింది?" మిత్రబృందం ప్రశ్న

"మీ బొందకి" అంటూ అవురుమన్నాడు లంఖిణీ హస్తగత ప్రాణాలను వెంట్రుకవాసిలో రక్షించుకొని ఇవతల పడ్డ రాజా ఉరఫ్ రాజారావు.

* * *


పెళ్ళిపెద్దలమీద సరోజ గూఢచారులను నియమించింది గోపికి బాజును చూస్తే చచ్చేభయం. ఈ సమాచారాన్ని గూఢచారి ఏజెన్సీవారు ఆమెకు అందజేశారు.

రోజూ సాయంత్రంపూట ఒకగంట సేపు ఈ గోపి అనబడే గోపీనాధశర్మ 'మిత్రబేధం' చదువుకుంటూ ఉంటాడు. ఆరోజు స్నేహితులంతా మామిడి తోటకు షికారువెళ్ళారు. మన చిన్నయ సూరి భక్తుడు చెట్టుక్రింద వయ్యారంగా పడుకొని, సంజీవకుని అంకెవిని భయ విహ్వలుడైన పింగళకుని చందాన్ని వర్ణించే ఘట్టాన్ని చదువుకోవటానికి సిద్ధమవుతున్నాడు.

ఇంతలో 'పారాయణం' ప్రారంభించబోతున్న చతుష్టయానికి 'బాబోయ్' అనే గావుకేక వినిపించింది.

తీరా వెళ్ళిచూస్తే గ్రాంధికంగాడు వణికిపోతున్నాడు. ముఖమంతా చెమటలు పట్టున్నది.

"ఏమిట్రా, ఏమయింది?" త్రొక్కిన




లాడారు మిత్రులు, ఏ పురుగైనా ముట్టుకున్నదేమోనని.

"బూతు. బూతురా" అంటూ గజగజలాడాడు.

"బూతేమిట్రా, నీబొంద?"

పుస్తకంలో బూతురా."

"ఈపాడు పుస్తకంలో ఉన్నదంతా బూతేకదరా. రోజూ నీవు మాట్లాడే బూతేకదరా, దీంట్లో వ్రాసింది?"

"చొక్కామీద పడిందిరా" అని కెవ్వుమన్నాడు. తీరా చూస్తే వాడివళ్ళో ఇంత బూజుపడి ఉన్నది. అదీ వాడి గోల.

"ఓరి నిన్ను తగలెయ్య. ఇంతలావు మనిషివి బూజునుచూసి హడిలిపోయావుట్రా. ఇంకా కాసేపుఉంటే చచ్చి ఊరుకుండే వాడివి."

"చచ్చు సన్యాసీ"

"పిరికి వెధవా"

"మార్తిమరును చూసి ఫాలుస్టాపు మూర్ఛపోయాడంటే షేక్స్పియరు కోతలు కోస్తున్నాడనుకొన్నాము, నీలాటి చచ్చువెధవైతే ప్రాణాలే విడిచి ఉండేవాడు."

"వెధవాయి."

"చవలాయి."

"చచ్చుపీనుగ."

ఈ దండకం ఎంతసేపు సాగేదోకాని విస్సిగాడికో అనుమానం వచ్చింది.

"అసలింతకీ వీడి పుస్తకంలోకి బూజు ఎట్లావచ్చిందిరా?"

"ఇంకెట్లా వస్తుంది? ఆ చిచింద్రీనే

పెట్టి ఉంటుంది, మనము భోలనాలకెళ్ళి నపుడు."

"ఆ పిల్లకెట్లా తెలుసుందిరా, వీడు బూజునుచూస్తే హడిలిచస్తాడని."

"అయ్యో బాబోయ్, ఆమె పిల్ల కాదురా నాయనోయ్, పిడుగు.

"చిచింద్రీ."

"చిచ్చుబుడ్డీ."

ముక్తాయింపు సాగిపోయింది.

*　　*　　*

ఇలా 'పెద్ద' లందరికీ సన్మానాలు జరిపించిన సరోజమీదనే గోపాలం పందెం కాశాడు. కాశాడంటే తన తెలివి తేటలమీద శక్తియుక్తులమీద ఉన్న నమ్మకంతో మాత్రం కాదు. అల్లరిపిల్ల మీద పెద్ద మనస్సుతో సరోజ అతని హృదయాన్ని దొంగిలించింది. ఆమె అందం అతని హృదయాన్ని పిండి వేసింది. ఆమె తన జీవితేశ్వరి కావాలని అతని మనస్సు ఆరాటపడింది. అందు కనే ఇలా ఆ అమ్మాయిచేతిలో ఓడిపోతే నన్నా, పెళ్ళిప్రయత్నాలు జరుగుతవనే ఆశతో పందెం వేశాడు.

అసలు ఈ దొంక తిరుగుడంతా లేకుండానే సరోజకు తన హృదయాన్ని విప్పి చెప్పుకోవాలని ప్రయత్నించాడు. ఆలోచించి, సంక్షిప్తం జాగ్రత్తగా మన స్సులో వ్రాసుకొని, అనేక రిహార్సల్సు హృదయంలో వేసుకొని అతను సరోజను పలకరించాడు. కాని సరోజ అతని నాటకాన్ని ఒక్క అడుగుసాగ నివ్వలేదు.

"కుమారి సరోజగారూ!" ఎగిరిపో జూస్తున్నగుండె గట్టిగా అదిమిపట్టుకొని గోపాలం చేసిన పలకరింపు.

"నాపేరు కుమారి సరోజకాదు. సరోజాకుమారీకాదు. సరోజ ఇంకా అంత వరకు నయమేలెండి. మాదగ్గు తాతయ్యలాగా అమ్మాయి సరోజా.... అని దీర్ఘం తీశారుకాదు. రక్షించారు."

ఎగిరిపోయింది గోపాలం గుండె ఉన్నచోట ఉండలేక ఎగిరిపోయింది: ఆనందము, భయము, ఆశ్చర్యము విల సిల్లేరసలో కాలకు గుడ్లప్పగించి నిలబడి పోయింది. అతని మనస్సు ఆ చిలిపి తనం ముందు నిశ్శేషమై మోకరిల్లింది అతని హృదయం. ఇక మాటలే మి వస్తాయి.

"అదేమిటండీ, అలా చూస్తారు? అసలింతకీ ఎందుకు పిలిచినట్లు?"

"అబ్బే, ఏమీలేదండీ?"

"ఏమీలేదా? ఏమీలేనిదానికి పనిలో ఉన్న నన్ను పిలిచారా?

చక్రాల్లాంటి కళ్ళు ఆకళ్ళలో కని పింపింది కోపంకాదు. సామాన్యమానవు లందుకోలేని ఏదో మధురభావం గోపా లం ప్రాణాలు జివ్వుమన్నాయి. కొంత ధైర్యం వచ్చింది.

పెద్దమనిషి: ఇక్కడ ఎంత మంది పని చేస్తారు!

యజమాని: పదిమందిలోను ఒకడు

"మీరు చాల అందంగా ఉంటా రండీ!"

"అబ్బో? పెద్ద డిస్కవరీచేసినవాళ్ళ లాగ మాట్లాడుతున్నారే? స్త్రీ ఛీర్సు చెప్పేదా? అగిసరే అసలింతకి నా అం దంతో మీకేమీ పని? నా అందాన్ని పొగిడే అధికారం మీ కెవ్వరిచ్చారు?"

తొలకరివానలు పడేముందు మేఘాలు గర్జిస్తాయి కాని ఆగర్జనలు విని భయపడె దెవరు? ఆ మేఘగర్జన ఎంతో ఆనంద దాయకంగా ఉంటుంది. సరోజ కేకలకు గోపాలమలాగే మురిసిపోయాడు. తొలకరి ప్రేమలు చిగురించినై అతని మనస్సులో కాని ఈ అమ్మాయిధోరణే మిటోమాత్రం అర్థంకాలేదు.

"మీరలా కోపంగా చూసే చెప్ప బోయే మాటకూడ నోట్లోనుంచి రాదు. కాస్త తియ్యగాచూడరాదుటండీ?"

తియ్యగాచూడటం ఆమె పసిహృద యం ఎరవన్ని తొక్కింది.

"ఆ.... తియ్యగా చూడాలేం, పాపం అంటే కండ్లో పంచదారనీళ్లు పోసుకొని చూడమన్నారా? ఈ కబుర్లకేమిటి? అస లింతకీ నన్నెందుకు పిలిచారో చెప్పండి.

"చెప్తాను మీరలా కాస్త చల్లగా మాట్లాడితే నా హృదయాన్ని మీ ముం దుంచుతాను. నేను మిమ్మల్ని ప్రేమిస్తు న్నాను."

"ప్రేమించండి అది మీ జన్మహక్కు నాతో చెప్పటమెందుకు? ఈ భాగ్యాని కేనా ఇంత హైరానపడ్డారు!"

గోపాలం కంగుతిన్నాడు. ఇంత విరామయంగా మాట్లాడే ఈ పిల్లతో ఎలావేగటం అసలింతకీ ఏమిటీమె మనస్సు? తనప్రేమ నంగీకరిస్తున్నదా లేదా?

"అయిపోయిందా మీరు చెప్పవల సిన దింకేమైనా ఉందా?"

"అలా తొందరపడితే ఎలాచెప్పండి? మరి మీ అనుమతి ఈ దీనునికి అను గ్రహిస్తారా?" పుస్తకాలు చదవటం మంచిదే అయింది గోపాలానికి లేకపోతే సమయానికి ఇలాంటిభాషరాకపోను!

"మీరు ప్రేమించుకోవటానికి నా అనుమతిఎందుకండీ?"

మల్లెలనడిగా తావిని అనుభవించేది? అయితే ఇలాంటి మాటలు పెదిమలు దాటిరాకూడదు. మనసులోనే ఆగిపో యినై.

"అహా, అలాకాదు మరి మీరు...."

"ఆ.... నేను నేను ఏంచెయ్యాలం టారు?"

"మరి.... మీరు.... మీరు.... మీరు కూడ ప్రేమిస్తున్నారా?"

"ఎవరిని?"

.... .... .... .... .... ....

"మిమ్మల్నా? నాకు మరింకేమీ పనిలేదనుకున్నారా? అవతల బోలెడంత

జూ

మనుష్యుల అలవాట్లను పరి శీలించే నిమిత్తం జంతువు అను అట్టేపెట్టిన స్థలం.

పనిఉంది చాల్లేపదండి" అంటూ పారిపోయింది.

లాభంలేదు. తన మనోహరిణికి తానంటే ఏమీ సదభిప్రాయం ఉన్నట్లు లేదని అనుకొన్నాడు గోపాలం.

గోపాలం ఉత్తవెధవ చచ్చు సన్యాసి అతను నెమలై పుట్టివుంటే శ్రావణ మేఘాలను చూచి నాట్యంచేసి ఉండే వాడుకాదు. కలువై జన్మించివుంటే చంద్రునిరాక చూచి సంతోషించి ఉండే వాడు కాదు. చకోరమై పుట్టివుంటే వెన్నెలను తిని అజీర్ణము చేసినదని గోలపెట్టి ఉండేవాడు. కోయిలై జన్మించి వుంటే లేమామిడి చిగుళ్ళు వగరుగా ఉన్నయ్యని వాటిని నిరసించి ఉండే వాడు.

కాకపోతే కన్నెవలపు తెలుసుకోలేక అతను అలా బాధపడి ఉండేవాడా? అతనికి సొగసుంది. సొగసైన మనసుంది. మనసిచ్చే మంచితనముంది. కాని కన్నె మనసుని తెలుసుకోగలిగిన హృదయ సౌందర్యములేదు. అతని మదిలో భావనా సౌందర్యము ఆక్షణానికి లోపించింది. లేకపోతే సరోజ వెళ్ళిపోతూ చూసిన చూపువలను అర్థముచేసుకొని ఉండే వాడు. ఆమె తనదైన హృదిలో మెదిలిన సిగ్గు దొంతరులనుండి పారిపోతున్నాదని గ్రహించి ఉండేవాడు. మాటలకందని సుందర భావాలను కన్నెవలపులు క్రొత్తభాషలో చెబుతాయని అతను తెలుసుకుని ఉండేవాడు.

అలాటిది లేదుకాబట్టి అతనుగగ్గోలు పడ్డాడు. తనంటే సరోజకు తిరస్కార భావమున్నదని అతని మనస్సు గోల పెట్టింది. అందుకే స్నేహితులతోపందెం వేశాడు, ఇలా అయినా మళ్ళా కొంత కథ నడుస్తుందేమోనని.

ఈ పందెం సంగతి సరోజకు గూఢచారి శాఖవారిద్వారా తెలిసింది, ఆ పిల్ల మనసు ఉల్లాసవంతమైంది! అయితే ఈ పిచ్చిబాబుకు తన మనస్సు అర్థంకాలే దన్నమాట. కంగుతిన్నాడు పాపం.




డాక్టర్ డి. కనకారావు
సెక్సు స్పెషలిస్టు
దాంపత్య జీవితంలో అశాంతియా?
నపుంసకత్వము, శుక్లనష్టము, సంతానహీనత, స్త్రీల ఋతువ్యాధులు, మధుమేహము, సుఖవ్యాధులతో బాధపడుతున్నారా? వెంటనే మాతో సంప్రదించండి.
మీ పూర్తి అడ్రసు వ్రాసి 20 పైసల కవరు జతపరచండి.
నవజీవన చికిత్సాలయం
శేషాద్రి శాస్త్రి వీధి, ఏలూరురోడ్డు గవర్నర్ పేట,
విజయవాడ-2

ఏమైనాసరే గోపాలాన్ని ఈ పోటీలో ఓడించవలసిందే ఇంతవరకు అతన్ని వదిలిపెట్టింది అంటే అది అతనిమీద మరులుకొన్నందువల్ల నే ఈ వచ్చిన పెళ్ళిపెద్దలందరిలోకి ఆమెను ఆకర్షించినవాడు గోపాలం. అతని సొగసు, హు. దాతనం, ఆమెకంటికానినై. పురుషత్వం మూర్తీభవించినట్లున్న ఆ స్ఫురద్రూపి ఆ జవ్వని కోర్కెలను రెచ్చగొట్టాడు. ఇతను తన మనోహరుడై తే వీళ్ళపందెంలో తనకల ఫలించబోతున్నది. ఏవిధంగానైనాసరే గోపాలాన్ని ఓడించాలి, అతను తనకు బందీకావాలి.

* * *

గోపాలం సరోజతమ్ముడితో స్నేహం చేశాడు. కథలు చదివిన అనుభవాన్ని పురస్కరించుకొని కాకపోయినా కాబోయే బావమరిది కాస్త ఇనిషియేటివు తీసుకుని "నువ్వు కాశీకి వెళ్ళవద్దు. మా అక్కాయినిచ్చి పెళ్లిచేస్తాం" అని చేయిపుచ్చుకొని లాగుతాడనే ఆశతో కాని ఈ కాలపు బావమరదుల్లో ఇలాంటి చొరవ తీసుకునే లక్షణాలేవీ కనిపించటంలేదు. ఏదో అన్ని ఏర్పాట్లు జరిగినతర్వాత ఆ క్షణానికివచ్చి 'నువ్వు కాశీకి వెళ్ళవద్దు" అని ధోవతుల చాపు కాజేయటం తప్ప ముందుపడే సూచనలేమీ కానరావటంలేదు. ఈ వెధవాయి అయితే అసలు సరైన సమాచారమే ఇవ్వలేకపోయాడు.

"ఏమోయ్, మీ చిన్నక్కయ్య బాగా పాడుతుందిటగదా?" అని అడిగితే "మా పెద్దక్కయ్య బాగా పాడుతుందండీ" అని సమాధానం చెప్పాడు

కాని గోపాలం సేకరించిన సమాచారం వేరు. ఆ రోజు సాయంత్రం సరోజ, ఆమె 'బలగం' తోటకు వెళ్ళుతున్నారని అక్కడ సరోజ పాటకచేరి ఉంటుందని అతను విషయసంగ్రహణ చేశాడు. ఈ 'మెడియరు వెంకటేశం' గాడేమో ఇలా చెబుతున్నాడు. సందేహనివృత్తి చేసుకోవాలి.

"మీ పెద్దక్కయ్యపాట సంగతి నాకెందుకోయి మీ సరోజక్కయ్య పాడలేదా ?"

"మా సరోజక్కయ్య సంగతి మాత్రం నీకెందుకూ ?" అమ్మో, వీడు చిచింద్రీ తమ్ముడే.

"ఆహా, ఏమీలేదు ఊరికే అడుగుతున్నాను. బాగా పాడలేదా ?"

"ఎన్నిసార్లు చెప్పాలి? మా సరో

### యుద్ధంలో చేరిన కారణం

ఒక సిపాయి: భాయి! సైన్యంలో నువ్వు ఎందుకోసం చేరినట్లు ?

రెండో సిపాయి: నాకు పెళ్లాం పిల్లాజెల్లాలేదు. యుద్ధమంటే ఇష్టం. మరి నీమాట ?

మొదటి సిపాయి: నాకు భార్య వుంది. కాని శాంతి కోసం సైన్యంలో ——ను.

జక్కయ్య పాడితే గాడిదలుకూడ వినవు సరే, నే వస్తాను. మీ దగ్గర బిస్కెట్లు అయిపోయినై గా మళ్ళా కొని పిలవండి" అంటూ తుర్రుమన్నాడు.

అయితే సరోజ ఈ వార్తనెందుకు ప్రచారం చేయించింది? మళ్ళా ఎవడి పనో పడుతున్నదన్నమాట. ఈసారి ఆ ఛాన్సు తనే తీసుకొని ఓడిపోతే భేషుగ్గా ఉంటుంది.

కాని నిరాయుధులతో యుద్ధం చేయనంటుందేమో సరోజ? తానూ సన్నద్ధంగానే వెళ్ళాలి. ఆమె ఎలాగు రెడీగానే ఉందికాబట్టి తనను ఓడించగలదు.

ఈ 'వెంకటేశం'గాడు ఒక క్లూ పారేసివెళ్ళాడు దాన్ని పట్టుకున్న గోపాలం ఆ వూరి చాకలిని బ్రతిమిలాడి వాడికి లంచంపెట్టి రెండు గాడిదలను సంపాదించాడు. తానేమి చెయ్యబోయేది తన మిత్రులకు వివరించాడు.

—సరోజ పాడుతూ ఉంటుంది.

ఆవిడ సగం పాటలో ఉండగా గోపాలం వెళ్ళాడు.

"ఏమండీ, పెళ్ళికూతురు చెల్లెలుగారూ! వీళ్ళు మీ బంధువులట మీ అడ్రసు తెలియక గోలపెడుతూవుంటే ఇక్కడకు తీసుకువచ్చాను" అంటాడు గోపాలం

వెనకగా దాక్కున్న 'పెద్ద'లందరూ ముందుకువచ్చి తోట దద్దరిల్లేటట్టునవ్వాలి సరోజ ముఖంలో మారే రంగుల్ని రాజాగాడు ఫొటో తీయాలి—

ఇదివిన్న పెద్దలందరూ భేష్, అంతా భేష్ అన్నారు.ఒక్కొక్కరు ఒక్కొక్క రకమైన నవ్వు ప్రాక్టీసు చేయటం మొదలుపెట్టారు. ఒకడు రాజనాలనవ్వు, ఒకడు నేపాళ మాంత్రికునినవ్వు, ఇంకొకడు పద్మనాభం నవ్వు ఇలాగ.

షెడ్యూల్డు టైముకు ఒక గంట ముందుగానే పెద్దలంతా తోటకు చేరుకున్నారు. ఎవరెవరు ఏ పొజిషనులో ఉండాలో నిర్దేశించాడు గోపాలం. తానేమో గాడిదలని పట్టుకొని దగ్గరలోనే మాపువేశాడు.

గంట అయిపోయింది.

గంటన్నర అయింది.

రెండుగంటలు గడిచిపోయినై.

సరోజ & పార్టీ రాలేదు. 'సభికులి' ఆలస్యాన్ని భరించలేకపోయారు. వాటిని సముదాయించుతూ మాటునుండి బయటకు వచ్చాడు గోపాలం.

ఇంతలో మెరుపులు ఉరుములు,పిడుగులు.

"ఆ హా హా, గోపాలంగారూ, బంధు ప్రేమ అంటే మీదేసుమండీ! రెండు రోజులు మీ వాళ్ళను చూడకపోతే బెంగెట్టుకుపోయినట్టున్నారు. అందుకే రెండుగంటలుగా మీ ఆత్మీయులతో కాలక్షేపం జేస్తున్నారు" అంటూ ప్రత్యక్షమైంది. ఆ వెనుకే బలగమంతా బిలబిలమన్నారు.

నవ్వుల మతాబులు వెలిగిపోయినై.

"వీళ్ళ పోజులుచూస్తే వీళ్ళు గోపాలంగారి ఆత్మీయుల్లాగా కనపడటం లేదే సరోజా అందోలంభిణి అలాగా, అండీ గోపాలంగారూ అయితే స్వాటీ ప్రాక్టీసు చేస్తున్నారా ఏమిటీ, తాళ్ళు చేత్తో పుచ్చుకున్నారు?"